epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జ్లు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 295 ఎడిటర్ : విక్రం కుమార్ గురువారం 03, జులై 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

: సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

- కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి
- రూ. 3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు
- డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు

2లో






## దేశానికి ఆదర్శంగా విపత్తు నిర్వహణ అథారిటీ

- నదీ పరీవాహక ప్రాంతాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు
- టీజీఎస్‌డీఎంఏపై సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థను బలోపేతం చేస్తున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈ సంస్థను తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ(టీజీఎస్‌డీఎంఏ)గా

తరువాయి 2లో



## పాక్ లో మరోసారి ఉగ్రదాడి... సీనియర్ అధికారి సహా ఐదుగురి మృతి

2లో

- పాకిస్థాన్‌లో రోడ్డు పక్కన అమర్చిన బాంబు పేలుడు
- ప్రభుత్వ అధికారి సహా ఐదుగురి దుర్మరణం
- మరో 11 మందికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బజౌర్‌లో ఘటన
- పాకిస్థానీ తాలిబన్ల పనేనని అధికారుల అనుమానం

## మేడారం జాతర తేదీలు ఖరారు.. జనవరి 28 నుంచి మహా వేడుక!

మేడారం మహాజాతర తేదీలను ప్రకటించిన పూజారులు

- వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి
- జనవరి 28న గద్దెలపైకి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు
- 29న చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి ఆగమనం
- 31న వనప్రవేశంతో జాతరకు ముగింపు

2లో







## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

: సీఎం చంద్రబాబు

2లో

- కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన
- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు
- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు
- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి



## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం.. దేశం దాటిస్తాం

- తీవ్ర నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను దేశం నుంచి బహిష్కరించాలని ట్రంప్ ప్రతిపాదన
- ఫ్లోరిడాలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో సంచలన వ్యాఖ్యలు
- దేశంలో పుట్టినవారికైనా, పౌరసత్వం పొందినవారికైనా ఇది వర్తిస్తుందని వ్యాఖ్య
- దీనిపై చట్టపరమైన స్పష్టత లేదని స్వయంగా అంగీకారం
- ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని న్యాయ నిపుణుల హెచ్చరిక
- కొన్ని నేరాలకు పాల్పడిన సహజ పౌరుల పౌరసత్వం రద్దుకు ఇప్పటికే చర్యలు

2లో

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుక.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## ఎక్తా గ్రూప్‌తో కలిసి
# గుడ్‌వర్క్స్ కోవర్క్ హైదరాబాద్‌లో ఎంట్రీ

- మేనేజ్డ్ ఆఫీసులు, జీసీసీ ఎనేబుల్‌మెంట్ లక్ష్యంగా వ్యూహాత్మక విస్తరణ



హైదరాబాద్, జూలై 2 : భారతదేశంలో ప్రీమియం మేనేజ్డ్ ఆఫీసుల ప్రొవైడర్‌గా పేరుగాంచిన గుడ్‌వర్క్స్ కోవర్క్, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఎక్తా గ్రూప్‌తో భాగస్వామ్యంగా హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న జీసీసీ మరియు ఎంటర్‌ప్రైజ్ హబ్‌లను దృష్టిలో పెట్టుకొని ఈ విస్తరణను ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ల్లో కలిపి 1.5 లక్షల చదరపు అడుగుల 'గ్రేడ్ ఎ' కార్యాలయ స్థలం అభివృద్ధి చేయనున్నారు. స్టార్టప్‌లు, స్కేల్‌అప్‌లు, జీసీసీలకు అనుకూలంగా మేనేజ్డ్, స్కేలబుల్ సొల్యూషన్లను అందించనున్నారు. గుడ్‌వర్క్స్ "సంసోవీ జీసీసీ" అనే ప్రత్యేక ప్లాట్‌ఫాంను ప్రారంభించనుంది. ఇది విదేశీ సంస్థలకు భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక వనరులు, నిబంధనలు, టాలెంట్, సలహా సేవలు అందిస్తుంది. హైదరాబాద్ దీని కేంద్రంగా నిలవనుంది. గుడ్‌వర్క్స్ కో ఫౌండర్ మరియు సీఈఓ విశ్వాస్ ముదగల్ మాట్లాడుతూ, "హైదరాబాద్ ఇప్పుడు జీసీసీల విస్తరణకు కేంద్రబిందువు. ఎక్తా గ్రూప్‌తో కలిసి మేము ఆఫీసులతో పాటు భారత మార్కెట్ ప్రవేశానికి సేవల్ని కూడా అందించబోతున్నాం" అని తెలిపారు. ఎక్తా గ్రూప్ ఛైర్మన్ శ్రీనివాస ముసాని మాట్లాడుతూ, "గుడ్‌వర్క్స్‌ను స్వాగతించడం మాకు ఆనందం. ఈ భాగస్వామ్యం గ్లోబల్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే కార్యాలయ అభివృద్ధికి దోహదం చేస్తుంది. త్వరలో విశాఖపట్నం, విజయవాడలలో కూడా విస్తరిస్తాం" అని అన్నారు. ప్రస్తుతం గుడ్‌వర్క్స్ దేశవ్యాప్తంగా 8 లక్షల చదరపు అడుగుల కార్యాలయాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్ కేంద్రాల ప్రారంభంతో ఈ స్థాయి 10 లక్షల చదరపు అడుగులకు చేరనుంది. హైటెక్ సిటీలో తొలి కేంద్రం 2025 మూడో త్రైమాసికంలో ప్రారంభం కానుండగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కేంద్రం ఏడాది చివర్లో ప్రారంభమవుతుంది. ఈ వ్యూహాత్మక అడుగు గుడ్‌వర్క్స్ మరియు సంసోవీ బ్రాండ్‌లను భారతదేశంలో ప్రముఖ జీసీసీ పరిష్కారాలుగా నిలబెడుతుంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు
# సేవలు అందించాలి!

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సామాజిక బాధ్యతగా ఏడాదికి కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు సేవ చేయడం ద్వారా వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మసంతృప్తి లభిస్తాయని ఆయన అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏఐజీ (AIG) ఆసుపత్రి నూతన విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయనే అపోహను ప్రజల నుంచి తొలగించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలంలో రూ. 3 వేల కోట్ల వ్యయంతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలాగే, నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులతో కలిపి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కొత్తగా 7 వేల పడకలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

### కొత్త వేదిక ఏర్పాటుకు సూచన

కార్పొరేట్ రంగంలో, విదేశాల్లో స్థిరపడిన వైద్యులు రాష్ట్రంలో సేవలు అందించాలనుకున్నా, అందుకు సరైన వేదిక లేదని ముఖ్యమంత్రి అన్నారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్ర వైద్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రస్తుతం ఒక ప్లాట్‌ఫామ్ లేదు. అలాంటి వారికోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం" అని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులతో అనుసంధానమై పేదలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

### ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత

ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఇప్పటివరకు రూ. 1,400 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించామని వివరించారు.

### మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న కోటి మంది మహిళల ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, నివారణ చర్యల్లో భాగంగా వారందరికీ ప్రత్యేక ఐడీ నంబర్‌తో కూడిన హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. క్యాన్సర్ చికిత్సలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో ఆరోగ్య రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించామని, డాక్టర్ నాగేశ్వర రెడ్డి వంటి నిపుణుల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి సేవలను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి రోగులు చికిత్స కోసం ఏఐజీకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మన నర్సులకు జపాన్‌లో మంచి డిమాండ్ ఉన్నందున, వారికి జపనీస్ భాషలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## మేడారం జాతర తేదీలు ఖరారు..
# జనవరి 28 నుంచి మహా వేడుక!

కోట్లాది మంది భక్తులు ఆరాధించే వనదేవతలు సమ్మక్క, సారలమ్మల జాతరకు ముహూర్తం ఖరారైంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం మహాజాతర 2026 తేదీలను పూజారుల సంఘం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ మహా వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈ జాతర జరగనుంది. పూజారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 28వ తేదీన సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి చేరుకుంటారు. దీంతో జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. మరుసటి రోజు అంటే జనవరి 29న, జాతరలో అత్యంత కీలక ఘట్టమైన సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుంచి గద్దెలపైకి తీసుకువస్తారు. జనవరి 30వ తేదీన భక్తులు తమ మొక్కులను చెల్లించుకోవడానికి పూర్తి రోజు కేటాయించారు. లక్షలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి తమ భక్తిని చాటుకుంటారు. ఇక చివరి రోజైన జనవరి 31న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడంతో ఈ మహాజాతర ముగుస్తుందని పూజారుల సంఘం తమ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ తేదీల ప్రకటనతో తెలంగాణ ప్రభుత్వంతో పాటు వివిధ రాష్ట్రాల్లోని భక్తులు జాతర ఏర్పాట్లకు సిద్ధమయ్యేందుకు మార్గం సుగమమైంది.

# పాక్‌లో మరోసారి ఉగ్రదాడి.. సీనియర్ అధికారి సహా ఐదుగురి మృతి

పొరుగు దేశం పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. ప్రభుత్వ వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రోడ్డు పక్కన అమర్చిన బాంబును పేల్చడంతో ఒక సీనియర్ ప్రభుత్వ అధికారి సహా ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనలో మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఉగ్రవాదులకు స్థావరంగా భావించే బజౌర్ జిల్లాలో బుధవారం ఈ దాడి జరిగింది. ప్రభుత్వ పనులపై వెళ్తున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్ ద్వారా ఐఈడీని పేల్చారు. ఈ ఘటనలో అసిస్టెంట్ కమిషనర్ ఫైసల్ సుల్తాన్‌తో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని జిల్లా పోలీసు చీఫ్ వకాస్ రఫీక్ తెలిపారు. ఈ దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించుకోనప్పటికీ, దీని వెనుక పాకిస్థానీ తాలిబన్ (టీటీపీ) హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో భద్రతా సిబ్బంది, ప్రభుత్వ అధికారులే లక్ష్యంగా టీటీపీ వరుస దాడులకు పాల్పడుతోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాకిస్థాన్‌లో టీటీపీ కార్యకలాపాలు మళ్లీ ఊపందుకున్నాయి. గత శనివారం ఇదే ప్రావిన్స్‌లోని ఉత్తర వజీరిస్థాన్‌లో సైనిక కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు మరణించిన విషయం తెలిసిందే. ఆ దాడికి తామే బాధ్యులమని పాకిస్థానీ తాలిబన్ గ్రూప్ లోని హాఫీజ్ గుల్ బహదూర్ వర్గం ప్రకటించింది. తాజా ఘటనతో పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో భద్రతా వైఫల్యాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఏడాదిలోనే ఇప్పటివరకు జరిగిన ఉగ్రదాడుల్లో 290 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని గణాంకాలు చెబుతున్నాయి.

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం..
## దేశం దాటిస్తాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు. మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు. వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం

- లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్
- రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస
- కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య

రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో



కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

* **మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి**

రాయపోల్, జూలై 1, అర్హులైన నిరు పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి పేర్కొన్నారు. మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఎంపీడీవో బాలయ్య తో కలిసి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు.రాష్ట్రం లో ప్రతినిరుపేద సొంతింట్లో నివచించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.దేశం లో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతులకు ఆనేక సంక్షేమ పథకాలు పెడుతుందన్నారు.దానిలో భాగంగా ఇటీవల రాష్ట్రం లో 67 లక్షల మంది రైతులకు,కోటి 46 లక్షల ఎకరాలకు రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్లు పెట్టుబడి సహాయం అందజేసిందన్నారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మల్లేశం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## తొగుట ఆరోగ్య కేంద్ర్రాన్ని , అకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

తొగుట జూలై 2 (సమయం న్యూస్) : సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ తోగుట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ల్యాబ్, ఫార్మసీ, ఓపి రికార్డులను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెరిగేలా చూడాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ నారాయణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రేవతి, స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అడిషనల్ కలెక్టర్

తొగుట జులై 2 (సమయం న్యూస్) : మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అడి షనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ సందర్శించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం వారు విద్యార్థులు బాగా చదువుకుని ఆర్థిక సావలంబన సాధించాలీ అని తెలిజేశారు. అన్ని రంగాల్లో ముందుండాలి అంటే ప్రదా నం చదువు మాత్రమే బాగా చదువుకుని జీవితం లో అనుకున్న లక్ష్యాలను సాధించాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి గారు, మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య , హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ జి. భాగ్య లక్ష్మి , యం ఆర్ ఓ, ఆర్ ఐ, పంచాయతీ సెక్రెటరీ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగువిస్తీర్ణం పెంచండి.. తక్కువ పెట్టుబడితో అధిక లాభం

* **జిల్లాలో 2,500ఎకరాల్లో సాగు లక్ష్యం**
* **హవేలీ ఘనపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహణ**
* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జూలై 2 (సమయం న్యూస్) :తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్టం మొదటి స్థానం లో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. హవేలీ ఘనపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహణ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు 2500 ఎకరాల లక్ష్యం కేటాయించగా, ఉద్యాన శాఖ లో అధికారుల కొరత ఉన్నందున, గత 15 రోజుల క్రితం ప్రతీ AEO వారిగా 30 ఎకరాల చొప్పున లక్ష్యంగా కేటాయించడం జరిగింది. తదనుగునంగా ఇప్పటివరకు గుర్తించిన రైతులు వివరాలను, తదుపరి కార్యచరణ గురించి సమీక్షించారు. మెదక్ జిల్లాలో 202324 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 202425 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025 26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1677 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెవెల్ లో సమీక్షలు నిర్వహింస్తునందున, మిగిలిన లక్ష్యాలను కూడా త్వరితగతిన వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. దేశానికే సరిపడా పామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం రైతులకు ఉందని గమనించి ఉద్యాన శాఖ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ని రాయితీ పైన అందిస్తుందన్నారు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ..ఇందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు . మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని..ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర వర్గాల రైతులకు 80 శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. నాటిన 4 ఏట నుంచి 30 ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్ పామ్ తోటల ఫలసాయం అందుతుందన్నారు. ఆయిల్ పామ్ పంట పండించడం ద్వారా రైతు సుస్థిర ఆదాయం నికరంగా ఎకరాకు 1,50, 000 పొందవచ్చని, చీడ పీడలు బాధ తక్కువగా ఉంటుందని, కోతుల, ప్రకృతి వైపరీత్యాల, దొంగల బెడద ఉండదు కావున వరి వేసే రైతులు పంట మార్పిడి దిశగా ప్రోత్సహించాలని కోరడం జరిగింది.అంతేకాకుండా కాకుండా ప్రభుత్వం తరుపున రాయితీలు ఎకరాకు రూ.50,918/ చొప్పున అందిస్తున్నది. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరుగుచున్నది. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, రాష్ట్రీయ ఆఫీస్ నుండి మెదక్ జిల్లా కు స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన ఉద్యాన జాయింట్ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని IIO PR ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి దృవీకరించగా, 202324 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగింది. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు M/s. లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. 9x9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి (Triangular method) లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వచ్చును. అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,మెదక్ ఉప సంచాలకులు విజయ నిర్మల, నర్సాపూర్ వ్యవసాయ ఉప సంచాలకులు సంధ్యా రాణి, కౌడిపల్లి ఉప సంచాలకులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు ,పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ రావు మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శిథిలావస్థలో గుర్తించిన పాఠశాల భవనాలను కూల్చి వేయండి

* **జిల్లా కలెక్టిట్ అభిలాష అభినవ్**



నిర్మల్ జూలై2 (సమయం న్యూస్) :శిథిలావస్థ పాఠశాలల భవనాలను కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల కూల్చివేతకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిథిలావస్థ పాఠశాల భవనాల కూల్చివేత, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదల, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు. అన్ని మండలాల్లో తహసీల్దారులు కలిసి శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అత్యంత ప్రమాదకరమైన భవనాలను మాత్రమే కూల్చివేతకు సిఫారసు చేయాలన్నారు. విద్యార్థులంతా భద్రతా వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శిథిలావస్థ భవనాల్లో విద్యార్థులు కూర్చోవద్దని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి నుంచి పూర్వ ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు వివిధ స్థాయిల్లో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవ్వకుండా చూడాలన్నారు. గురుకులాలు, ఇతర సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తూ, ఇప్పటికి కూడా తరగతులకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి వారితో మాట్లాడి తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ సీట్లు సాధిస్తే తిరిగి వారికి ఆయా విద్యాసంస్థల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తామని భరోసా వారికి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, ఏసీజీఈ పరమేశ్వర్, విద్యాశాఖ అధికారులు నరసయ్య, లింబాద్రి, ప్రవీణ్, ఎంఈఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగుల

# ప్రత్యేక ప్రజావాణిలో అర్జీలు సత్వరం పరిష్కారం చేయాలి

* **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




మహబూబ్ నగర్ జూలై2 (సమయం న్యూస్) : వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అందిన అర్జీలు సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.. ప్రతినెలా మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వయో వృద్ధులకు,దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులు, దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం నిర్వహించిన ప్రజావాణిలో వృద్ధులు,దివ్యాంగుల నుండి 19 అర్జీలు అందినట్లు తెలిపారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. గత ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన అర్జీలు పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి లో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా నివేదికను వివరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార,సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు వైపులా బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక పద్మావతీ కాలనీ ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇరుకుగా ఉందని, అక్కడి నుండి మార్చాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు వినతి పత్రాన్ని సమర్పించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఆర్టీసీ డిఎం సుజాత, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం,బాలయ్య, మనోహర్ రావు, కోటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మ అవార్డులు–2026 నామినేషన్లు జూలై 31, 2025 తుది గడువు

న్యూ ఢిల్లీ జూలై2 (సమయం న్యూస్) :గణతంత్ర దినోత్సవం, 2026 సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డులు 2026 కోసం నామినేషన్లు/సిఫార్సులు మార్చి 15, 2025న ప్రారంభమయ్యాయి. పద్మ అవార్డులకు నామినేషన్లకు చివరి తేదీ జూలై 31, 2025. పద్మ అవార్డులకు నామినేషన్లు/సిఫార్సులు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (https://awards.gov.in)లో ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించబడతాయి. పద్మ విభూషణ్, పద్మ భూషణ్ మరియు పద్మశ్రీ అనేవి దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. 1954లో స్థాపించబడిన ఈ అవార్డులను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. ఈ అవార్డు 'విశిష్ట కృషి'ని గుర్తించడానికి ప్రయత్నిస్తుంది మరియు కళ, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ మరియు ఇంజనీరింగ్, ప్రజా వ్యవహారాలు, పౌర సేవ, వాణిజ్యం మరియు పరిశ్రమ మొదలైన అన్ని రంగాలలో/విభాగాలలో విశిష్ట మరియు అసాధారణ విజయాలు/సేవలకు ఇవ్వబడుతుంది. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేని అందరు వ్యక్తులు ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు మరియు శాస్త్రవేత్తలు తప్ప, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కాదు. పద్మ అవార్డులను "ప్రజల పద్మ"గా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల, అన్ని పౌరులు నామినేషన్లు/సిఫార్సులు చేయాలని అభ్యర్థించారు, స్వీయ నామినేషన్‌తో సహా. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు, ఎస్సీలు & ఎస్టీలు, దివ్యాంగులు మరియు సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వారి నుండి వారి గొప్పతనం మరియు విజయాలు నిజంగా గుర్తింపు పొందాల్సిన అర్హత ఉన్న ప్రతిభావంతులైన వ్యక్తులను గుర్తించడానికి సమిష్టి ప్రయత్నాలు చేయవచ్చు. నామినేషన్లు/సిఫార్సులు పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో పేర్కొన్న అన్ని సంబంధిత వివరాలను కలిగి ఉండాలి, కథన రూపంలో (గరిష్టంగా 800 పదాలు) ఒక ప్రశంసా పత్రంతో సహా, ఆమె/అతని సంబంధిత రంగంలో/విభాగంలో సిఫార్సు చేయబడిన వ్యక్తి యొక్క విశిష్ట మరియు అసాధారణ విజయాలు/సేవను స్పష్టంగా వెల్లడిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో (https://mha.gov.in) మరియు పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in) 'అవార్డులు మరియు పతకాలు' శీర్షిక కిందా అందుబాటులో ఉన్నాయి. ఈ అవార్డులకు సంబంధించిన చట్టాలు మరియు నియమాలు https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్‌తో వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయి.ఆసక్తి గలవారు తుది గడువు జులై 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# చేనేత కార్మికుల రుణమాఫీ కోసం 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ

* మంత్రి తుమ్మల
* 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి - మంత్రి తుమ్మల

హైదరాబాద్ జూలై2 (సమయం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా



సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫీని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు TGCO నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర్డర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.



## ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమీక్ష

* లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం

నిజామాబాద్, జూలై 02 (సమయం న్యూస్): వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ రాజు, డీఎంఓ డాక్టర్ తుకారాం రాథోడ్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజ్ మెంట్

* తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
* నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
* రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ జూలై2 (సమయం న్యూస్) :ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ (తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ)ని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ (TGSDMA) ను పునర్వ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి



శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటర్ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ "వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చేస్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తాం." భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాధ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి.గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, జులై 02(సమయం న్యూస్).: నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఉదయం మేయర్ జోనల్, సర్కిల్ స్థాయి అధికారులతో కలిసి బంజారాహిల్స్ డివిజన్ బంజారా లేక్ లో ఉన్న గుర్రపు డెక్క తో పాటు ఇతర వ్యర్థాలను తొలగించే ప్రక్రియను పరిశీలించారు. ఏ.ఎల్.ఓ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ టి సి మిషన్ తో పాటు డ్రోన్ తో దోమల నివారణకు చేపట్టే పిచికారి ని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో నగర వాసులకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ఇతరాత్ర అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కీటక నాశిని నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాల ముందస్తు శానిటేషన్ డ్రైవ్, దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు వార్డు వారీగా తీసుకొని ఒక్కొక్క వార్డు లో 4 దఫాలుగా ఫాగింగ్, శానిటేషన్ డ్రైవ్ ను ముమ్మరంగా చేపట్టినట్లు వివరించారు. డెంగ్యూ ప్రబలిన ఇంటితో పాటు చుట్టూ ఉన్న గృహాలకు డెంగ్యూ వ్యాధికి గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నగర వాసులు కూడా తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య, ఎంటమాలజీ ఈఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఆన్ లైన్ జీరో పర్మిట్ విధానం అమలు

* టీజీఎండీసీ ద్వారానే ఇసుక కొనుగోలు
* జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం జూలై2 (సమయం న్యూస్) :జిల్లా లో ఆన్‌లైన్ జీరో పర్మిట్ సిస్టమ్‌ని పక్కాగా అమలు చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టం, టీజీ ఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీ ఎండిసి, ఇరిగేషన్ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇసుక అక్రమ రవాణా పైన ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి చిన్న తరహా ఖనిజాలైన కంకర, మట్టి, ఇసుక కోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్ జీరో పర్మిట్ ను అధికారులు తప్పకుండ అమలు చేయాలని.... ప్రభుత్వ పనులను



చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరో పర్మిట్ కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆమోదించాలన్నారు. తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం ఏర్పరచి.. ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుందన్నారు. వివిధ నిర్మాణాలకు ఇంజనీరింగ్ శాఖలకు ఎంత మేరకు ఇసుక అవసరం అవుతుందో వివరాలను విధిగా టీజీ ఎండిసికి సమర్పించాలన్నారు. ఎక్కడ కూడా ఇష్టారీతిన ఇసుకను, చిన్న తరహా ఖనిజాలు తీయకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం, అనుమతులు ఉండాలన్నారు. వర్ష కాలం ప్రారంభం అయినందున... ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రహదారుల రిపేర్ లు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ Ad విజయ్ కుమార్ వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో లాల్ దర్వాజా బోనాలలో పాల్గొన్న స్పీకర్

* గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్వరెడ్డి

తెలంగాణ భవన్ లోని శ్రీ మహంకాళి దేవాలయంలో జరిగిన లాల్ దర్వాజ బోనాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మరియు తెలంగాణ లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు. ఆలయ సాంప్రదాయాలతో స్పీకర్ గారికి, చైర్మన్ గారికి ఘనంగా స్వాగతం పలికిన సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, కళాకారులు. మహంకాళి అమ్మవారికి పూజలు నిర్వహించిన స్పీకర్ గారు, చైర్మన్ గారు. వెంట ఉన్న తెలంగాణ




భవన్ రెసిడెంట్ కమిషనర్ డా. శశాంక్ గోయల్, తెలంగాణ భవన్ అధికారులు, సిబ్బంది, భక్తులు.

# విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి

* జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
* దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు
* ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఎలిగేడు, జూలై 02 (సమయం న్యూస్) : విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు





అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటోను, 1997778 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డుకు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక
www.samayamdaily.net


# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్

హనుమకొండ జూలై2 (సమయం న్యూస్) : నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన శాయిపేట్ కు చెందిన నూక రాజేష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం




తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మారు నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో వరుస చైను స్నాచింగ్ లకుక పాల్పడుతున్న క్రమంలో మట్టెవాడ, సుబేదారి హన్మకొండ, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏడు కేసులు నమోదు అయి అరెస్టు అయినాడు సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని నకిలీ విత్తనాలు విక్రయానికి పాలుపడుతునట్లు సీపీ గారు వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని ఇదే క్రమంలో నేడు రెండవ పిడి యాక్ట్ నమోదు చేశారని.. అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.



## ఆస్కి డైరెక్టర్ ను కలిసిన కమిషనర్..

హైదరాబాద్ జూలై 2 (సమయం న్యూస్) :అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) డైరెక్టర్ డా.జనార్ధన రెడ్డి నీ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నేపద్యం లో డైరెక్టర్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు బల్దియా కు శానిటేషన్ విభాగం లో ఆస్కి సాంకేతిక సహకారం అందిస్తున్నందున అట్టి ప్రాజెక్ట్ ల గురించి చర్చించారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

* **ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**

హనుమకొండ జూలై2 (సమయం న్యూస్) :పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్,ఖమ్మం పోలీస్ కమీషనరేట్,మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్,బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ఫోటోగ్రఫీ & వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్ లు అధికారులకు



తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, తో పాటు జోనల్ కు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను పరామర్శించిన అశోక్ సాదుల

శివంపేట్ జులై 2 (సమయం న్యూస్) :సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారిని హాస్పిటల్ లో పరామర్శించిన భారతీయ జనతాపార్టీ యువ నాయకులు అశోక్ సాదుల , బీజేపీ సీనియర్ నాయకులు వెల్మకన్న మాజీ సర్పంచ్ కాజీపేట రాజేంధర్ , హవేలీ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షులు ఈర్ల రంజిత్ రెడ్డి తదితరులు పరామర్శించారు. అనంతరం రఘునందన్ రావు అశోక్ సాదుల గారితో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శివ్వంపేట మండలంలోని ప్రతి గ్రామంలో గెలిచి బీజేపీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలి నాగేష్, చంద్రం గౌడ్ , విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

* **ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి**
* **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జూలై 2 (సమయం న్యూస్) :బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గత సంవత్సరం



ఆపరేషన్ స్మైల్ 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1,తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఆపరేషన్ ముస్కాన్24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22,మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు. డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు. అనంతరం జూలై 1 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ XI , అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 , 112. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

* **జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం.**

రాయపోల్, జూలై2 భారత రాజ్యాంగ నిర్మాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లపై ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశురాం అన్నారు. దేశవ్యాప్త లక్ష పోస్టు కార్డు ఉద్యమం గత నెల 23న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ప్రారంభమై బుధవారం మండల కేంద్రం రాయపోల్ కు చేరుకోగా దళిత బహుజన సంఘాలు ఘన స్వాగతం పలికాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని రాసి హిల్టన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడిందని,ఆనాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉండేదే కాదన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 500 మందితో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పోస్ట్ కార్డ్స్ పోస్ట్ బాక్స్ లో వేసి ప్రధాని నరేంద్ర మోడీ కి పంపడం జరిగిందన్నారు. 2026 వరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లక్ష మందితో పోస్ట్ కార్డులు ఉద్యమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైసరాములు మండల అధ్యక్షులు రవి,ప్రశాంత్, ప్రకాష్, మల్లయ్య, నరసయ్య, రాములు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 ఆదాయం సమకూరిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

* **5 మండలాలో 2 కోట్ల 44 లక్షలతో 23 అభివృద్ధి పనులు**

పెద్దపల్లి, జూలై 02 (సమయం న్యూస్) :మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల500 ఆదాయం సమకూరిందని ఈ ఆదాయం ద్వారా సంబంధిత మండలాల్లో రోడ్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని చెరువులలో నుంచి ఇప్పటి వరకు 9 వేల 185 లారీ టిప్పర్ ట్రిప్పుల మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 రూపాయల ఆదాయం సమకూరిందని అన్నారు. పెద్దపల్లి మండలంలోని చేతికుంట చెరువు, కల్వా చెరువు ద్వారా 330 లారీ టిప్పర్ ట్రిప్పులు, సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం షాంగై కుంట ద్వారా 71 లారీ టిప్పర్ ట్రిప్పులు, శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు ద్వారా 1575 లారీ టిప్పర్ ట్రిప్పులు, ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలోని అప్పమాయ



చెరువు ద్వారా 2125 లారీ టిప్పర్ ట్రిప్పులు, అలిమయ చెరువు ద్వారా 3713 లారీ టిప్పర్ ట్రిప్పులు, పెందుర్తి గ్రామంలోని ఊర చెరువు ద్వారా 1191 లారీ టిప్పర్ ట్రిప్పులు, మద్దని మండలం సూరాయిపల్లి గ్రామంలోని రెడ్డి చెరువు ద్వారా 180 లారీ టిప్పర్ ట్రిప్పులు మొత్తం 9185 లారీ టిప్పర్ ట్రిప్పులు మట్టి తరలించమని అన్నారు. మట్టి తరలింపు ద్వారా లభించిన ఆదాయంలో 2 కోట్ల 44 లక్షల రూపాయలతో మంథని, ఓదెల, పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలంలో అంతర్గత సిసి రోడ్లు, ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తు పనులకు, కేజీబీవీ లో అదనపు సౌకర్యం కల్పనకు వినియోగించడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాశమైలారం పరిశ్రమ ప్రమాదంపై జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు

* **అధికారుల సమిష్టి చర్యలతో సహాయక చర్యలు వేగవంతం**
* **సంగారెడ్డి కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో మల్టీడిపార్ట్మెంట్ రెస్పాన్స్**
* **సిగాచి ప్రమాదం స్థలంలో రంగంలో జిల్లా అధికారులు**

సంగారెడ్డి జూలై2 (సమయం న్యూస్) :సిగాచి పరిశ్రమ ప్రమాదంపై జిల్లా యంత్రాంగం చర్యలు సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని శాఖలను రంగంలోకి దింపింది. ఘటన జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ స్థలానికి చేరుకుని పర్యవేక్షణ చేపట్టారు. ఈ ప్రమాదానికి సంబంధించి చర్యలను సమన్వయం చేసేందుకు అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. రెవెన్యూ శాఖ నుండి నాలుగు డివిజన్లకు చెందిన ఆర్డీవోలు, ఐదుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సంగారెడ్డి, ఆందోల్, జహీరాబాద్ డివిజన్లకు చెందిన తహసీల్దార్ లు రంగంలోకి దిగారు. పరిస్థితిని సమీక్షించి బాధితులకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ నుండి డీఎం & హెచ్ ఓ డాక్టర్ గాయత్రి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓలు, ఇతర మెడికల్ అధికారులతో కూడిన బృందం పటాన్ చెరు ఏరియా ఆసుపత్రిలో గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. డి.సి.హెచ్.ఓ వారి టీమ్ కూడా తక్షణ వైద్య సేవలందించేందుకు కృషి చేస్తోంది. మున్సిపాలిటీల విభాగం నుండి ఇస్నాపూర్, తెల్లాపూర్, అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్లు తమ బృందాలతో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. పంచాయతీరాజ్ శాఖ నుండి జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, 10 మంది ఎంపీడీవోలు, ఎంపీఓలు సైతం సహాయక చర్యలు చేపట్టారు. ఇక పోలీస్ శాఖ, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు, అగ్నిమాపక శాఖ ప్రత్యేక రిస్క్ టీంలు మంటలు అదుపులోకి తీసుకురావడానికి నిరంతరం శ్రమించాయి.

## ఇకపై విద్యార్థులకు హెల్త్ కార్డులు

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగు కై నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి




* **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ జూలై2(సమయం న్యూస్): 202526 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు ఆయిల్ పామ్ సాగుకై నిర్దేశించిన 1500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యాన్ని సాదించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దిశించబడిన 1500 ఎకరాల లక్ష్యం కు గాను, ఇప్పటి వరకు 438.50 ఎకరాలకు, పరిపాలన మంజూరి చేసి 55 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను నాటడము జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల సాగు పై రాష్ట్ర ప్రభుత్వం అత్యదిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు సమిక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉద్యాన శాఖలో ఫీల్డ్ సిబ్బంది లేకపోవడముతో మండల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ లెవెల్ AEO ల సహాయముతో ఆయిల్ పామ్ రైతుల గుర్తింపు చేపట్టేందుకు సమావేశంలో చర్చించి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎకరాకు సుమారుగా 50 వేల రూపాయల వరకు, మొక్కలపైనా, డ్రిప్ పైన, 4 సంవత్సరాల వరకు అంతర పంట మెయింటెనెన్స్ కు సబ్సిడీ రూపేణా ప్రభుత్వం నుండి సహాయం లభిస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పై అవగాహనా కల్గించి పంట మార్పిడిగా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ, జోనల్ మేనేజర్ , ఏరియా మేనేజర్ , ఫీల్డ్ సిబ్బంది , లక్ష్యం సాధించే విధంగా కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో 2021 సంవత్సరం లో నాటిన ఆయిల్ పామ్ తోటల నుండి, ఆయిల్ పామ్ తాజా గెలల దిగుబడులు మొదలయ్యాయని ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 250 ఎకరాలలో 37 మంది రైతుల నుండి 410 టన్నుల గెలలను ఆయిల్ పామ్ కంపెనీ వారు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేశారని వివరించారు. ప్రభుత్వం ప్రతి నెల ఒక ఫార్ములా ప్రకారం అంతర్జాతీయ క్రూడ్ పామ్ ఆయిల్ ధరలను అనుసరించి రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేయాల్సిన ధరలను నిర్ణయిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం లో కూడా పని దినాలు, కొంత నగదు సబ్సిడీ తో ఆయిల్ పామ్ తోటలు నాటుటకు ప్రొత్సాహకం కల్పిస్తునట్లు తెలిపారు. ఉద్యాన శాఖ పథకం అనుసంధానం తో మొక్కల సరఫరా, మొదటి 4 సంవత్సరాల వరకు అంతర పంటలకు, రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా కట్టించి, జిల్లా కు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు రామ లక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి కె.వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డివిజన్ ఉద్యాన అధికారులు, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ పాఠశాల తనిఖీ

రాయపోల్, జూలై 2; మండల కేంద్రం రాయపోల్ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను బుధవారం ఎంపీడీవో బాలయ్య,మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి నరేష్, ప్రాథమిక కేంద్ర వైద్యులు డాక్టర్ మహారాజ్,లు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగ దిని పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించారు. గదిలో నిల్వ ఉన్న బియ్యం ఇతర వంట సామాగ్రిని చూశారు. పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్వైచ్ఓ సుగంధ లత ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు

గుమ్మడి దల, జూలై 2, సమయం న్యూస్ : విద్యుత్ భద్రత వారోత్సవాలను గుమ్మడిదల సబ్ డివిజన్ పరిధిలో బుధవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుమ్మడిదల ఏడిఈ దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిన్నారం, గుమ్మడిదల సెక్షన్లలో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందికి భద్రతపరమైన కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది భద్రత ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారులకు సేవలు అందజేయాలని తెలియజేశారు. వర్షాకాలం కారణంగా తీసుకోవలసిన తగు జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి రవీందర్, జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అయ్యమ్మ చెరువు సందర్శించిన మున్సిపల్ కమిషనర్

జిన్నారం, July 2, సమయం న్యూస్ : గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో గల అయ్యమ్మ చెరువును బుధవారం కమిషనర్ వెంకటరామయ్య సందర్శించారు. అయ్యమ్మ చెరువులో వేసిన చెత్తాను జెసిబి సహాయంతో తొలగించి శుభ్రం చేయడం జరిగింది. చెరువు పరిసర ప్రాంతాల్లో ఎవరైనా చెత్తను వేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్త వేయడం ద్వారా చెరువు పూర్తిగా కలుషితంగా మారుతుందని ఆయన అన్నారు. గతంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను వాడుకలోకి తీసుకురావాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో ఈ ఈ నరసింహారాజు, మేనేజర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే స్టేషన్లో తనిఖీలు చేపట్టిన డ్రగ్ కంట్రోలింగ్ టీం

కాజీపేట జూలై2 (సమయం న్యూస్) :వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలాలతో కాజిపేట్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్‌లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఇన్స్పెక్టర్ సతీశ్, ఆర్.ఐ శివ కేశవులు, కాజీపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

* **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండజూలై2(సమయం న్యూస్).: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వివిధ శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత అవగాహనకల్పించాలన్నారు.గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు సందర్శించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు చికున్ గున్యా, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల బారీన పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్లలో వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని, సంబంధిత ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇవ్వాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉపయోగకరంగా లేని వస్తువులు ఉన్నట్లయితే తీసేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని ఎంఈఓలు, మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీజనల్ వ్యాధులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటుగా వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయాలన్నారు. నీరు నిల్వ ఉండి లార్వా వృద్ధి చెందకుండా నిరోధించాలన్నారు. గ్రామపంచాయతీలలో ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు కనీసం ఒక వార్డును తనిఖీ చేసి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థల్లో మంచినీటి వసతి, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించాలన్నారు. వంట చేసే ప్రదేశంతో పాటు వంట వడ్డించే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి గురువారం పరిసరాలను పరిశీలించాలని, ఏవైనా నీటి నిల్వలు ఉన్నట్లయితే తీసివేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వందరోజుల ప్రణాళికను రూపొందించి 24/7 పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యల గురించి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. సీజనల్ వ్యాధుల అంశం అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, నిర్మాణ సామగ్రి రేట్లు, వన మహోత్సవం, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ట్రైనింగ్ గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.




### పాశ మైలారం ప్రమాద సంఘటనలో

# ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

* **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి జూలై, 2 (సమయం న్యూస్) :ఇస్నాపూర్ మండలం పాశ మైలారం లో ని సిగాచి పరిశ్రమలో రిస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు చేరుకొని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఘటనా స్థలాన్ని వారు తరచూ సందర్శించి సహాయక బృందాలకు మార్గదర్శనం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఐల కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రం ఏర్పాటు చేసామన్నారు. వారి కుటుంబ సభ్యులకు భోజనం, తాత్కాలిక నివాసం, రవాణా వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. బాధిత కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బాధి తులు వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేసామన్నారు. ఒడిశా, బీహార్ రాష్ట్రాల అధికారులు కూడా సహాయక చర్యలు అందిస్తున్నారు. సిగాచి ఫార్మా పరిశ్రమ ప్రమాద తాజా పరిస్థితులను కలెక్టర్ వివరించారు. సిగాచి పరిశ్రమ అధికారికంగా అందిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా అందించారు. మొత్తం 143 మంది ఉద్యోగులు వివరాలు అందించారు.సురక్షితంగా ఉన్నవారు 60,గాయపడి చికిత్స పొందుతున్నవారు 35,గుర్తించబడిన మృతుల సంఖ్య 18, గుర్తించలేని మృతదేహాలు 20 , గల్లంతైనవారు 10, మంది ఉన్నారు. కుటుంబాలకు అప్పగించిన మృతదేహాలు 18, ప్రయోగశాలలో DNAఫలితాల కోసం పెండింగ్‌లో 18 నమూనాలు ఉనాయి. ఇంకా సేకరించాల్సిన మృతదేహాల నమూనాలు 2, పరీక్షించాల్సిన కుటుంబ సభ్యుల రక్త నమూనాలు 25, ఇంకా 5 కుటుంబాల నుండి సేకరించాల్సి ఉంది. గుర్తించలేని కుటుంబా0ల సంఖ్య 3, DNA ద్వారా మ్యాచ్ అయిన నమూనాలు 5, పూర్తయిన పోస్టుమార్టం (PME): 36 మృతుల కుటుంబాలకు రూ. 1,00,000 చొప్పున మంజూరు. చేసిన కుటుంబాల సంఖ్య: 18, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున మంజూరైనవారు 34, తాత్కాలిక ఆర్థిక సహాయంకింద 18 మృతుల కుటుంబాలకు రూ. 1,00,000 చొప్పున, గాయపడిన 34 మంది కి రూ.50,000 చొప్పున చెల్లించిన తాత్కాలిక సహాయం, మిస్సింగ్ అయిన 10 కార్మికుల కుటుంబాలకు రూ.10,000 చొప్పున తాత్కాలిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. బాధిత కుటుంబాలు లేదా వారి బంధువులు సమాచారం కోసం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 08455276155 ను సంప్రదించవచ్చు. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా వారి అవసరాలపై సత్వర స్పందించడానికి సిబ్బంది కార్యాలయ పని వేళల్లో అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు.

# ఫార్ములా ఈ రేస్ కేసు: ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

* సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు
* ఫార్ములా ఈ-రేస్ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం
* మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నోటీసులు జారీ
* గురువారం ఉదయం 11:30 గంటలకు విచారణకు రావాలని పిలుపు
* నెల రోజుల విదేశీ పర్యటన తర్వాత హైదరాబాద్ వచ్చిన వెంటనే సమన్లు



హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈరేస్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు ఏసీబీ అధికారులు మరోమారు నోటీసులు జారీ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ నోటీసులు జారీ చేశారు. ఫార్ములా ఈకార్ రేస్ నిర్వహణకు సంబంధించిన కేసులో ఏసీబీ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 11:30 గంటలకు తమ ఎదుట విచారణకు హాజరు కావాలని అర్వింద్ కుమార్‌కు పంపిన నోటీసులో పేర్కొన్నారు. ఈవెంట్ నిర్వహణలో ఆయన పాత్ర, ఇతర ఆర్థిక లావాదేవీలపై అధికారులు ఆయన్ను ప్రశ్నించే అవకాశం ఉంది. గత నెల రోజుల పాటు అర్వింద్ కుమార్ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన జూన్ 30వ తేదీన తిరిగి హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. ఆయన నగరానికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు తాజాగా ఈ నోటీసులు జారీ చేయడం గమనార్హం. గతంలోనూ ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

## కేబుల్ బ్రిడ్జిపై భారీగా ట్రాఫిక్ జామ్



మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై భారీగా ట్రాఫిక్ జామ్‌అయింది. దాదాపు రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కేబుల్ బ్రిడ్జిపై నుంచి రోడ్ నెం. 45 వరకూ వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రూట్‌లో ఐటీ ఉద్యోగులు రాకపోకలు సాగించడం, రోడ్లు చిన్నగా ఉండటంతో తరచూ భారీగా ట్రాఫిక్ జామ్ అవుతున్నట్లు వాహనదారులు చెబుతున్నారు. వర్షం పడితే మరింత నరకంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వాతావరణం చల్లగా ఉండటం, అప్పుడప్పుడు వర్షం కూడా కురుస్తుండటంతో రోడ్లపై ఉన్న గుంతల్లో నీళ్లు నిలిచిపోతున్నాయని, దీంతో స్లోగా వెళ్లాల్సి వస్తుందని, ఈ మేరకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని అంటున్నారు. జీహెచ్ ఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉంది: హరీశ్ రావు

* చంద్రబాబుకు రేవంత్ బ్యాగ్ మ్యాన్ గా మారారన్న హరీశ్
* తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా బనకచర్లకు మద్దతిస్తున్నారని విమర్శ
* రేవంత్ కు బేసిన్ల గురించి తెలియదని ఎద్దేవా

ఏపీ సీఎం చంద్రబాబు కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'బ్యాగ్ మ్యాన్'గా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కేవలం తన రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి భవన్‌లో నీటిపారుదల శాఖపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రజెంటేషన్ చూస్తే హైదరాబాద్‌లో కాకుండా అమరావతిలో ఇచ్చినట్లుందని, దాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే తయారు చేసిందనే అనుమానం కలుగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ సీఎం ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో, ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆ ప్రజెంటేషన్‌లో ఉద్దేశపూర్వకంగానే చూపించలేదని ఆరోపించారు. "బనకచర్ల కట్టే చంద్రబాబు రేవంత్‌కు దేవుడిలా కనిపిస్తున్నారు. అదే బనకచర్లను ఆపాలని పోరాడుతున్న బీఆర్ఎస్ మాత్రం చచ్చిన పాములా కనిపిస్తోంది" అని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్‌ను చచ్చిన పాముతో పోల్చడంపై హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నిజంగానే చచ్చిన పాము అయితే, కాంగ్రెస్ నేతలు నిద్రలో కూడా దాని గురించే ఎందుకు కలవరిస్తున్నారని ప్రశ్నించారు. పదకొండేళ్లుగా కేంద్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ కూడా చచ్చిన పామేనా? అని ఆయన నిలదీశారు. టెక్నికల్‌గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా, ఆయన మనసంతా ఏపీ వైపే ఉందనే విషయం రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డి, చంద్రబాబు మధ్య తెరవెనుక ఒప్పందాలు జరిగాయని హరీశ్ రావు ఆరోపించారు. 2024లో ప్రజాభవన్ వేదికగా రేవంత్ రెడ్డి, బెజవాడ వేదికగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గోదావరిబనకచర్ల ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపారని అన్నారు. దీనికి కొనసాగింపుగా, 2024 నవంబర్ 15న, ఆ తర్వాత డిసెంబర్‌లోనూ ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశారని, ఈ లేఖలన్నీ బయటకు వచ్చినా



రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఈ కుట్రను తాను ఈ ఏడాది జనవరి 24న ప్రెస్ మీట్‌లో బయటపెట్టానని, ఆ తర్వాతే తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంతకు ముందు తేదీ వేసి కేంద్రానికి లేఖ రాశారని హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన పోరాటం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందని, ఇది తమ పోరాట ఫలితమేనని స్పష్టం చేశారు. అపెక్స్ కమిటీ సమావేశంలో బనకచర్ల అంశం చర్చకు రాలేదని, కేవలం సముద్రంలోకి వృథాగా పోతున్న 3 వేల టీఎంసీల నీటిపై ఇరు రాష్ట్రాలు కూర్చుని మాట్లాడుకోవాలని మాత్రమే నిర్ణయించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి నదీ బేసిన్లపై కనీస అవగాహన లేదని, అహంకారంతో మాట్లాడితే ప్రజలు అధఃపాతాళానికి తొక్కడం ఖాయమని హెచ్చరించారు.

## కొండా సురేఖపై ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఫిర్యాదు !





తెలంగాణ మంత్రి కొండా సురేఖకు మరో షాక్ తగిలింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఎన్నికల సమయంలో కొండా సురేఖ తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ప్రదీప్ రావు వెల్లడించారు. ఇక ఇందులో భాగంగానే కొండా మురళి వ్యాఖ్యలను ఈసీ దృష్టికి తీసుకెళ్లారు ప్రదీప్ రావు. తె లంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొండా సురేఖపై బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసారు ఎర్రబెల్లి ప్రదీప్ రావు . ఇదే విషయంలో ఇప్పటికే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. దీంతో ఈ వ్యవహారంలో ఈసీ స్పందనపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఇది ఇలా ఉండగా గత ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు చేసి గెలిచామని కొండా మురళి ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. ఎన్నికల కోసం నాకు ఉన్న 500 ఎకరాలలో 16 ఎకరాలు అమ్మేశానని ఈ సందర్భంగా వెల్లడించారు. నా రాజకీయ జీవితంలో ఉన్నత వర్గాలతో పోటీ.. నాకు ఎవరు పైసలు ఇవ్వాల్సిన పనిలేదు అంటూ కొండా మురళి వ్యాఖ్యానించారు. ఇక ఆయన వ్యాఖ్యల నేపథ్యంలోనే... కొండా సురేఖ ఎన్నికపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నారు ప్రతిపక్ష పార్టీ నాయకులు.

## ఆ పదమూడు మంది ఏమయ్యారో..
## సిగాచి ఫ్యాక్టరీ పేలుడు తర్వాత మిస్సింగ్

పాశమైలారంలోని సిగాచీ ఫ్యాక్టరీలో సోమవారం ఉదయం భారీ పేలుడు సంభవించిన విషయం విదితమే. ఈ ఘటనలో 36 మంది కార్మికులు, సిబ్బంది మరణించారని, మరో 34 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. క్షతగాత్రులు ఆసుపత్రులలో చికిత్స పొందుతుండగా.. గుర్తుపట్టలేనంతగా మారిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి బాధిత కుటుంబాలకు అందిస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ ప్రమాదం తర్వాత పదమూడు మంది కార్మికులు కనిపించకుండా పోయారని సమాచారం. ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న కార్మికులు, సిబ్బంది సంఖ్యపై



గందరగోళం నెలకొంది. అధికారవర్గాల సమాచారం ప్రకారం.. పేలుడు సంభవించిన సమయంలో 143 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. గుర్తించిన మృతదేహాల వివరాల ఆధారంగా 14 మంది చనిపోయారని అధికారికంగా ప్రకటించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, కంపెనీ మాత్రం ఆ సమయంలో 156 మంది విధుల్లో ఉన్నారని చెబుతోంది. మరో పదమూడు మంది సిబ్బంది కనిపించడంలేదని తెలిపింది. ఫ్యాక్టరీలో శిథిలాల తొలగింపు పూర్తయ్యాకే ఈ పదమూడు మంది కార్మికులు, సిబ్బందికి సంబంధించిన వివరాలు తెలిసే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, సిగాచి పరిశ్రమ వద్ద మూడో రోజు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. భారీ క్రేన్లు, జేసీబీల సాయంతో శిథిలాలను తొలగిస్తున్నారు.



## వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. బుధవారం ఉమ్మడి జిల్లా మంత్రులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, అందుకే అన్నదాతలకు ఎలాంటి కష్టం రాకుండా తోడుగా నిలిచామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎనిమిది అంశాలపైనే చర్చ చేయాలని భావించారు. అందులో సాగునీటి పథకాలు, విద్య, వ్యవసాయం, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, ఆరోగ్యం, వైద్యం, మౌలిక సదుపాయాలు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, మహిళా శక్తి, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి పై సమీక్ష ఎజెండా అంశాలుగా నిర్ణయం చేశారు. కానీ సమయాభావం వల్ల కేవలం వ్యవసాయం, విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, సామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్ , నెల్లికంటి సత్యం, శాసనసభ్యులు బాలు నాయక్ , వేముల వీరేశం, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామేలు, అనిల్ కుమార్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి మూడు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశంలోనే తొలిసారి..
## తెలంగాణ నుంచే శ్రీకారం: డిప్యూటీ సీఎం భట్టి కీలక పిలుపు

హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 4న ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని గ్రామశాఖ అధ్యక్షుడి నుంచి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈనెల 4న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పర్యటన నేపథ్యంలో బుధవారం ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రం అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. నాలుగో తేదీన సాయంత్రం మూడు గంటలకల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత



కాంగ్రెస్ కమిటీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు.

## తమిళనాడులో ఘోర ప్రమాదం.. తెలంగాణకు చెందిన ముగ్గురు దుర్మరణం

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారును అతివేగంగా వచ్చిన ఓ లారీ ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న తెలంగాణకు చెందిన ముగ్గురు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. ధర్మపురి సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణలో వనపర్తి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. విహారయాత్రలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను తరిమేస్తున్నారు: మంత్రి సీతక్క

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను బీజేపీ ప్రభుత్వం బలవంతంగా తరిమివేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల అణచివేతలో భాగంగానే ఛత్తీస్ గఢ్ రాష్ట్రఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలు లో ఇవాళ కవాసీ లఖ్మాను ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, తదితర నేతలతో కలిసి ఇవాళ సీతక్క లఖ్మాను పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి, ఆరు సార్లు ఎమ్మెల్యే, ఆదివాసిల అగ్ర నేత కవాసీ లఖ్మాని అకారణంగా పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుందని మండిపడ్డారు. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఏలాంటి సాక్షాదారాలులేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారని మండిపడ్డారు. కవాసీ లఖ్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందని ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతోంది.

## కోర్టు తీర్పుపై స్పందించిన మహ్మాద్ షమీ మాజీ భార్య హసిన్ జహాన్



భారత క్రికెటర్ మహ్మద్ షమీ, తన భార్య హసిన్ జహాన్ మధ్య గత కొన్ని సంవత్సరాలుగా విడాకుల గొడవలు నడుస్తున్న విషయం తెలి సిందే. అయితే ఇదే విషయంలో కలకత్తా హైకోర్టు మహ్మద్ షమీకి తన విడిపోయిన భార్య హసీన్ జహాన్‌కు జీవన ఖర్చులకు గాను 4 లక్షల రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తంలో 1.5 లక్షలు హసీన్ జహాన్‌కు, 2.5 లక్షలు వారి కుమార్తె ఐరాకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే కోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై ఈ రోజు షమీ భార్య హసీన్ జహాన్ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. "నేను పెళ్లి చేసుకునే ముందు మోడల్‌గా, సినిమాల్లో నటించేదానిని. పెళ్లి తర్వాత షమీ నన్ను నా వృత్తిని వదులుకోవాలని బలవంతం చేశాడు. నేను గృహిణి జీవితాన్ని మాత్రమే గడపాలని అతను కోరుకున్నాడు. నేను షమీని ఎంతగానో ప్రేమించాను కాబట్టి.. ఆయన నిర్ణయాలను నేను సంతోషంగా అంగీకరించాను. కానీ ఇప్పుడు నాకు సొంత సంపాదన లేదు. మా పోషణకు షమీ అన్ని బాధ్యతలను భరించాలి. అందుకే అతను దీనిని తిరస్కరించినప్పుడు మేము కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.

## భారత్ పుంజుకుంటుందా?.. నేటి నుంచే రెండో టెస్టు



ఇంగ్లాండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో గెలిచే అవ కాశాలను చేజేతులా కోల్పోయి 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. చివరి రోజు ఇంగ్లాండ్‌ను కట్టడి చేయలేక మ్యాచ్‌ను సమర్పించుకుంది. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ వెనుకబడగా.. ఇంగ్లాండ్ 10తో ఆధిక్యంలోకి వెళ్లింది. నేటి నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బస్టన్ స్టేడియంలో రెండో టెస్టు ప్రారంభంకానుంది. తొలి టెస్టు పొరపాట్లను సరిదిద్దుకుని రెండో టెస్టులో పుంజుకోవాలని టీమిండియా భావిస్తున్నది. అయితే, ఎడ్జ్‌బస్టన్‌లో పేలవ రికార్డు టెన్షన్ పెడుతున్నది. ఆ స్టేడియంలో ఒక్కసారి కూడా గెలవని భారత్‌కు సవాల్ తప్పదు. మరి, ఈ సారి ఏమైనా అద్భుతం చేస్తుందో చూడాలి. మరోవైపు, తొలి టెస్టు విజయంతో ఇంగ్లాండ్ ఆత్మవిశ్వాసంతో ఉన్నది. ఆధిక్యాన్ని 20కు పెంచుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది.

*** తుది జట్టులో భారీ మార్పులు?**

తొలి టెస్టులో ఓటమితో భారత్ తుది జట్టులో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. దీంతో తుది జట్టు నుంచి ఎవరిని తప్పిస్తారు? ఎవరిని తీసుకుంటారు? అనేది ఆసక్తికరంగా మారింది. హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్‌కు తుది జట్టు సెలెక్షన్ సవాల్‌గా మారింది. ప్రధానంగా బుమ్రా రెండో టెస్టు ఆడతాడా?లేదా?అన్నది ఇంకా క్లారిటీ లేదు. చివరి నిమిషంలోనే నిర్ణయం తీసుకుంటామని కెప్టెన్ గిల్ చెప్పాడు. బుమ్రాకు రెస్ట్ ఇస్తే ఆ ప్లేస్ కోసం ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్‌లలో ఒకరికి చోటు దక్కనుంది. టెస్టుల్లో ఇంకా అరంగేట్రం చేయనప్పటికీ రెండు వైపుల స్వింగ్ చేసే అర్షదీప్‌కే టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గుచూపొచ్చు. తొలి టెస్టులో నిరాశపర్చిన సాయి సుదర్శన్, కరుణ్ నాయర్‌లపై ఏం నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఇద్దరు స్పిన్నర్లను ఆడించే అవకాశాలు ఉన్నట్టు అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చాట్ తెలిపిన నేపథ్యంలో వీరిలో ఒకరిపై వేటు వేసే చాన్స్ లేకపోలేదు. రవీంద్ర జడేజాతోపాటు మరో స్పిన్నర్ కోటా కోసం కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ పోటీపడుతున్నారు. బ్యాటింగ్ సామర్థ్యం ఉన్న సుందర్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పేసర్ శార్దూల్ ఠాకూర్‌పై వేటు వేయనున్నట్టు తెలుస్తుంది. అదే జరిగితే అతని ప్లేస్‌లో నితీశ్ కుమార్ రెడ్డిని తీసుకోవచ్చు.

**తప్పులు సరిదిద్దుకుంటారా?**

తొలి టెస్టులో ఓటమి టీమిండియా స్వయంకృతమే. కీలక సమయాల్లో తప్పిదాలే భారత్ ఓటమిని శాసించాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 471, 464 భారీ స్కోర్లే చేసింది. జైశ్వాల్, గిల్, పంత్, రాహుల్ మంచి ఫామ్‌లో ఉండటం టీమిండియా బ్యాటింగ్ బలాన్ని తెలియజేస్తుంది.

## ఆన్‌లైన్‌లో ఫొటో వైరల్.. 'హిట్ 3' బ్యూటీ క్లారిటీ



హైదరాబాద్: నాని హీరోగా నటించిన 'హిట్ 3'లో వర్ష పాత్రలో కనిపించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కోమలి ప్రసాద్. ఇటీవల ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన తన ఫొటోని ఉద్దేశించి తాజాగా ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను సినీ రంగంలోనే కొనసాగాలనుకుంటున్నానని చెప్పారు. ఆ ఫొటోని ఆధారంగా చేసుకొని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. తెలుగింటికి చెందిన కోమలి ప్రసాద్ నటి మాత్రమే కాకుండా వైద్యురాలనే (డెంటిస్ట్) విషయం తెలిసిందే. ఇటీవల ఆమె డాక్టర్ కోట్ ధరించి ఓ దంత వైద్యశాలలో దిగిన ఫొటోని ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. దీనిని చూసిన పలువురు ఆమె యాక్టింగ్‌కు గుడ్‌బై చెప్పేసి పూర్తిస్థాయిలో డాక్టర్‌గా కొనసాగనున్నారని మాట్లాడుకున్నారు. ఈమేరకు ఆన్‌లైన్‌లో ప్రచారం జరిగింది. పలు వెబ్‌సైట్స్‌లోనూ కథనాలు ప్రచురితమయ్యాయి. నెట్టింట వైరల్‌గా మారిన ఈ ప్రచారంపై తాజాగా ఆమె స్పష్టతనిచ్చారు. జీవితాంతం తాను నటిగానే కొనసాగాలనుకుంటున్నానని చెప్పారు. "యాప్రాన్ ధరించి ఉన్న ఇటీవల నేను షేర్ చేసిన ఓ ఫొటో అనవసరమైన చర్చకు దారితీసింది. నటనను వదిలేసి నేను వైద్యురాలిగా వృత్తి బాధ్యతలు నిర్వహించనున్నానని ప్రచారం జరిగింది. ఈమేరకు కొన్ని వార్తలు నా దృష్టికి వచ్చాయి. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదు. ఎంతోకాలం శ్రమించిన తర్వాత పరమేశ్వరుడి దయతో నటిగా నా ప్రయాణం ఈ స్థితికి చేరుకుంది. నన్ను, నా శ్రేయోభిలాషులను ఇబ్బందిపెట్టేలా అనవసరమైన ప్రచారాన్ని ఇప్పుడు నేను కోరుకోవడం లేదు. విధిని నేను నమ్ముతా. దానివల్లే నేను ఈ రంగం వైపు అడుగులు వేశా. చివరివరకూ ఇదే రంగంలో కొనసాగాలని.. ఉన్నతంగా వర్క్ చేయాలని అనుకుంటున్నా. నాపై నమ్మకం ఉంచిన శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు. స్క్రిప్ట్‌ల ఎంపిక విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నా. మీ అందరూ గర్వపడేలా సినిమాలు చేస్తా. త్వరలోనే కొత్తసినిమాలకు సంబంధించిన అనౌన్స్‌మెంట్స్‌తో మీ ముందుకువస్తా" అని ఆమె పేర్కొన్నారు. 'నేను సీతాదేవి', 'నెపోలియన్', 'రౌడీ బాయ్స్', 'శశివదనే', 'హిట్ 2, 3' చిత్రాల్లో నటించారు కోమలి ప్రసాద్.



”

**ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, నటి అనుపమ పరమేశ్వరన్ పూల ప్రింట్‌లతో అలంకరించబడిన సున్నితమైన గులాబీ రంగు చీరలో అందరి దృష్టిని ఆకర్షించింది. @poojakara-nam ద్వారా స్టైల్ చేయబడింది**

# సినిమా

## ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి విషమం

### వెంటిలేటర్‌పై చికిత్సలు



తెలుగు సినిమా ప్రేక్షకులను తెలంగాణ పంచ్‌లతో అలరించిన నటుడు ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఆయనకు వెంటిలేటర్ పై చికిత్సలు అందిస్తున్నారు. కమెడియన్‌గాను, విలన్‌గాను పలు చిత్రాల్లో మెప్పించిన వెంకట్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో డయాలసిస్ తీసుకున్న ఆయన ఆరోగ్యం కొంత మెరుగు పడినప్పటికీ, ఇటీవల మళ్లీ క్షీణించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ల ప్రకారం, డయాలసిస్ తాత్కాలిక పరిష్కారమే, శాశ్వతంగా బతికేందుకు కిడ్నీ మార్పిడి అవసరమవుతుందని వెల్లడించారు. అయితే ఈ చికిత్సలు భారీ ఖర్చుతో కూడుకున్నవి గా ఉండటంతో, ఫిష్ వెంకట్ కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంది. ఈ పరిస్థితుల్లో ఆయన భార్య, కుమార్తె 'దయచేసి మా కుటుంబాన్ని ఆదుకోండి' అంటూ సినీ ప్రముఖులకు, అభిమానులకు భావోద్వేగంతో విజ్ఞప్తి చేస్తున్నారు. వెంకట్‌కు గాంధీ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందింది. అలాగే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రూ.2 లక్షల ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటారు. ఇప్పుడు పరిస్థితి మరింత విషమించడంతో ఆ కుటుంబం ఆర్థిక సాయం కోరుతోంది.



## నాలుగో పెళ్లి చేసుకున్న వనిత?

తమిళనటుడు విజయ్ కుమార్, మంజుల కుమార్తె వనిత విజయ్ కుమార్. నటి మాత్రమే కాకుండా, వ్యాపారవేత్త, నిర్మాత, టీవీ వ్యాఖ్యాత, యూట్యూబర్‌గానూ పలు రంగాల్లో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. తమిళ చిత్రం 'చంద్రలేఖ' తో సినీరంగ ప్రవేశం చేసిన ఆమె, 'దేవి' వంటి చిత్రాల ద్వారా తెలుగులోనూ మంచి గుర్తింపు పొందారు. అయితే వనిత సినీ కెరీర్ కన్నా ఆమె వ్యక్తిగత జీవితం మరింతగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పటి వరకు ఆమె మూడు వివాహాలు చేసుకొని, వాటన్నింటినీ విడాకులతో ముగించుకున్నారు. ముందుగా ఆకాశ్ అనే వ్యక్తిని మొదటి వివాహం చేసుకుంది. వీళ్లకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అభిప్రాయ భేదాల వల్ల విడిపోయారు. తర్వాత ఆనంద్ అనే వ్యాపార వేత్తను వివాహ మాడింది. వీళ్లకు ఒక కూతురు ఉంది. ఈ బంధం ఎక్కువ కాలం నిలువలేదు. తర్వాత పీటర్ పాల్ అనే ఫొటో గ్రాఫర్ తో మూడో పెండ్లి చేసుకున్నారు. అది కాస్తా విఫలమై పోయింది. ఇక ఇప్పుడు తాజాగా రాబర్ట్‌తో నాలుగో వివాహం చేసుకున్నారు. ఈ వివాహ సమయంలో వనిత ఎమోషనల్ అవ్వడం, రాబర్ట్ ఆమె మెడలో తాళి కట్టిన సందర్భంగా కన్నీరు పెట్టుకోవడం ఆ వేడుకను హృద్యంగా మార్చాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కానీ ఇదంతా 'మిసెస్ & మిస్టర్' కోసమని తాజాగా బయటపెట్టారు. ఈ సినిమాలో వనితా విజయ్ కుమార్, రాబర్ట్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వనితనే దర్శకత్వం వహించింది. ఈమె కూతురు జోవికా నిర్మాతగా వ్యవహరించింది.

## ఒక పాటే మిగిలింది!!



మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా విశ్వంభర. భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్డేట్ వచ్చింది. భారీ విజువల్స్, విభిన్న కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. వశిష్ట మల్లిడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, విడుదల తేదీ గురించి క్లారిటీ రాకపోవడంతో చిరు అభిమానులు టెన్షన్ పడుతున్నారు. ఇప్పటివరకు సినిమా గురించి సైలెంట్ గా ఉన్న వశిష్ట ఓ క్లారిటీ ఇచ్చేశాడు. సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిందని, ఒక పాట మాత్రమే మిగిలి ఉందంటున్నారు. ఈ సినిమాకు భారీగా వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి ఫ్రేమ్ లో విజువల్ అద్భుతంగా ఉండాలనే ఆకాంక్షతో తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. మిగిలిపోయిన పాటను కూడా త్వరలో చిత్రీకరిస్తామని చెప్పుకొచ్చారు. ఈ స్పెషల్ సాంగ్‌లో మౌని రాయ్ కనిపించనున్నారన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయిన వెంటనే విడుదల తేదీ ప్రకటిస్తామంటున్నారు డైరెక్టర్ వశిష్ట తెలిపారు. మెగా అభిమానులు సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.